తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం
22 ఏప్రిల్ 2026
పేజీలు : 8

# ఐదుసార్లు దొంగలకు ఓట్లు వేసినా, అభివృద్ధి మాత్రం శూన్యం

- 10 సంవత్సరాలలో అన్ని కార్యాలయాలు ఖాళీ అయ్యాయి
- సుల్తానాబాద్ ను ఏ విధంగా అభివృద్ధి చేయాలో నాకు బాగా తెలుసు
- ప్రజలు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి
- సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో సుల్తానాబాద్ ను సుందరంగా తీర్చి దిద్దుతా
- 15 కోట్లతో ఉర చెరువు మినీ ట్యాంక్ బండ్ గా అభివృద్ధి
- రోడ్లు, రే లింగ్, వాకింగ్ ట్రాక్, లైటింగ్, బోటింగ్, ఏర్పాటు
- తీగల బ్రిడ్జి నిర్మాణానికి ప్రయత్నం
- మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావు

**సుల్తానాబాద్,ఏప్రిల్ 21(జనంసాక్షి) :** గత పది సంవత్సరాలు పరిపాలించిన బి ఆర్ ఎస్ పార్టీ దొంగలకు ఐదుసార్లు ఓట్లు వేసిన సుల్తానాబాద్ మాత్రం ఎలాంటి అభివృద్ధి జరగలేదని, ఉన్న కార్యాలయాలన్నీ, తరలిపోయాయని పెద్దపల్లి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు ధ్వజమెత్తారు. మంగళవారం స్థానిక పెద్ద చెరువును15 కోట్లతో మినీ ట్యాంక్ బండ్ గా నిర్మాణం చేసేందుకు ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణారావుకు మున్సిపల్ చైర్పర్సన్ బిరుదు రాధాకృష్ణ మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. శంకుస్థాపన అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, తాను శివ పల్లి గ్రామంలో పుట్టినా, రూపు నారాయణపేటలో పెరిగిన నిత్యం సుల్తానాబాద్ లో ఉంటూ తన విద్యార్థి దశ పూర్తి అయిందని, సుల్తానాబాద్ లో ప్రతి ఒక్కరితో సత్సంబంధాలు ఉన్నాయని తెలిపారు. సుల్తానాబాద్ లో అన్ని వర్గాల నాయకులు ప్రజలు ఉన్నా కానీ ప్రత్యేక స్థానం ఉందని, ఇక్కడి నుండే తెలంగాణ ఉద్యమకారులు, ఇక్కడి నుండే జాతీయస్థాయి క్రీడాకారులు ఉన్నట్లు స్పష్టం చేశారు. అలాంటి సుల్తానాబాద్ 10 సంవత్సరాల బి ఆర్ ఎస్ పార్టీ దొంగల పాలనలో పూర్తిగా ధ్వంసం అయ్యిందని, సుల్తానాబాద్ లో ఏమాత్రం అభివృద్ధి జరగకపోగా, ఇక్కడ ఉన్నటువంటి అన్ని కార్యాలయాలు ఇతర ప్రాంతాలకు తరలిపోయినా, ఐదుసార్లు బి ఆర్ ఎస్ పార్టీకి ఓట్లు వేసిన ప్రజలు కనీసం ప్రశ్నించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎమ్మెల్యేగా గెలిచి రెండున్నర సంవత్సరాలు కావస్తున్న సుల్తానాబాద్ ప్రజలు ఏమి అడగకున్నా ఇప్పటికీ కోట్లాది రూపాయల అభివృద్ధి చేసి చూపించానని, సుల్తానాబాద్ పై నాకున్నటువంటి ప్రేమ అలాంటిది అని తెలిపారు. తాను గెలిచి రెండున్నర సంవత్సరాలు కావస్తున్న ఇక్కడి ప్రజలు




ప్రశ్నించలేదని, ప్రశ్నిస్తేనే సమస్యలు తెలుస్తాయని అభివృద్ధి జరుగుతుందని అన్నారు. సుల్తానాబాద్ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడంలో భాగంగా గతంలో చెరువు రోడ్డు తో పాటు వేణుగోపాలస్వామి దేవాలయం వరకు, శివాలయం రోడ్లు వెడల్పు చేసి సుందరమైన సిసి రోడ్లు మంజూరు చేయించానని, కొన్ని నిర్మాణం కాగా మిగతావి పూర్తి చేస్తానన్నారు. అంతేకాకుండా అంబేద్కర్ విగ్రహం నుండి గట్టపల్లి రోడ్డు వరకు డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తవుతుందని సెంట్రల్ లైటింగ్ నిర్మాణం జరుగుతుందని, స్పష్టం చేశారు. అంతేకాకుండా రెండు ఐలాండ్ లు 50 లక్షల చొప్పున కోటి రూపాయలతో నిర్మాణం చేస్తున్నామని, **మిగతా 5లో**





## ఇటుక బట్టీని సందర్శించిన జడ్జి గణేష్

**సుల్తానాబాద్,ఏప్రిల్ 21(జనంసాక్షి) :** కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడి మృతి చెందిన బాలిక కుటుంబాన్ని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ మంగళవారం పరామర్శించారు. బాధిత కుటుంబం పనిచేస్తున్న ఇటుకబట్టీ కి వెళ్లి మృతి వివరాలను బాలిక తల్లిదండ్రులతో అడిగి తెలుసుకున్నారు. కార్మికులకు ఇటుక బట్టీల్లో కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. కార్మికుల కుటుంబాలకు రక్షణ కల్పించాలని ఇటుక బట్టీ యజమానికి సూచించారు. న్యాయసేవాధికార సంస్థ ద్వారా బాధిత కుటుంబానికి తగు సహాయం అందించడం జరుగుతుందని, దాడికి సంబంధించిన వివరాల నివేదికను జిల్లా జడ్జికి పంపించడం జరుగుతుందని జడ్జి గణేశ్ తెలిపారు. జడ్జి వెంట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వోడ్నాల రవీందర్, ప్రధాన కార్యదర్శి అవునూరి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు ఆవుల శివకృష్ణ, ఏజీపీ దూడం ఆంజనేయులు తో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఐకేపి సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**○ రైతుల శ్రమకు తగిన ప్రతిఫలం అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉంది..**

అంతర్గాం, జనంసాక్షి : పాలకుర్తి.. అంతర్గం మండలాల్లో మంగళవారం సాయంత్రం ఐకేపి సెంటర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఘనంగా ప్రారంభించిన రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ రైతులు పండించిన ధాన్యాన్ని సరైన ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఉద్దేశంతో ఈ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల శ్రమకు తగిన ప్రతిఫలం అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని, మధ్యవర్తుల వల్ల రైతులు నష్టపోకుండా నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయించుకోవాలని రైతులకు సూచించారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి రైతు ఆర్థికంగా బలపడేలా అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్, స్థానిక నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మహాత్మా గాంధీ ఉపాధి పథకంతో
## ప్రాథమిక పాఠశాల నూతన వంటగది ప్రారంభోత్సవం





**కథలాపూర్ ఏప్రిల్ 21 (జనం సాక్షి)** కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో మంగళవారం రోజున ఉర్దూ ప్రాథమిక పాఠశాల,అంగన్వాడీ కేంద్రంలో మహాత్మా గాంధీ ఉపాధి పథకం ద్వారా 5 (అయిదు లక్షలు)విడుదలైన నిధులతో నిర్మించిన నూతన వంటగదిని ప్రారంభించారు.ఈ సందర్భంగా నిధులకు ప్రత్యేక చొరవతో సహకారాన్ని అందించిన కేంద్రమంత్రివర్యులు శ్రీ బండి సంజయ్ కుమార్,రాష్ట్ర అధికార ప్రతినిధి చెన్నమనేని వికాస్ రావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మూదాం రవి,ఉపసర్పంచ్ చిట్యాల మల్లయ్య,బీజేపీ మండల అధ్యక్షులు మల్యాల మారుతి,పంచాయతీ కార్యదర్శి నర్సారెడ్డి,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరావు,గాంధారి శ్రీనివాస్,కాసోజి ప్రతాప్,ఎండి హఫీజోద్దీన్,అల్గొట్ ప్రమోద్,సిరిమల్లె రాజశేఖర్,నాంపల్లి లింబాద్రి,వీరమల్ల శ్రీనివాస్, మల్యాల శ్రీకర్,జంబర్తి నర్సింగం,తోపారపు నర్సయ్య,ముంజ వీరేందర్,గాందారి నరేష్,ఎల్ల వినోద్,కాసోజీ ప్రశాంత్, ద్యావల్ల ప్రవీణ్ స్కూల్ టీచర్స్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో ఆవు గాయలతో మృతి



**గన్నేరువరం, ఏప్రిల్ 21 (జనంసాక్షి):** కుక్కల దాడిలో గాయపడిన ఆవు మృతి చెందింది. వివరాల్లోకి వెళితే గన్నేరువరం మండలంలోని జంగపల్లి గ్రామనికి చెందిన అట్టికం మధుసూదన్ పాడి రైతు ఆవుపై సోమవారం అర్ధరాత్రి కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. ఈ దాడిలో ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. సుమారు ఆవు 30 వేల రూపాయల విలువ ఉంటుందని రైతు తెలిపాడు. గ్రామంలో కుక్కలు అధిక సంఖ్యలో ఉన్నాయని, దాడులు చేస్తున్నాయని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వృద్ధులు, చిన్నారులు బయటకు వచ్చేందుకు భయపడుతున్నారన్నారు. మండల అధికారులు స్పందించి కుక్కలను తరలించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# వరి ధాన్యం కొనుగోలు సమస్యల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 21 ( జనం సాక్షి )** రబీ సీజన్‌లో వరి ధాన్యం కొనుగోలు సమయంలో రైతులకు ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కరీంనగర్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు.వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా రైతులు కంట్రోల్ రూమ్ నంబర్ 9154249727కు సమాచారం ఇవ్వాలని జిల్లా పౌర సరఫరాల అధికారి నర్సింగరావు సూచించారు. అందిన ఫిర్యాదులను వెంటనే పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతు సోదరులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ సమస్యలను తెలియజేయాలని ఆయన కోరారు.

# ఘనంగా డాక్టర్ రఘు జన్మదిన వేడుకలు

- విజయవంతమైన స్వచ్ఛంద రక్తదాన శిబిరం
- ప్రభుత్వాసుపత్రిలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ



**మెట్ పల్లి, ఏప్రిల్ 21(జనం సాక్షి )** నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఆయన జన్మదినం సందర్భంగా పట్టణంలోని రాద్యా బ్లడ్ బ్యాంక్ లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పలువురు యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అందులో పాల్గొని రక్తదానం చేశారు. అదేవిధంగా పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అక్కడ చికిత్స పొందుతున్న వారికి పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. ఫ్రెండ్స్ వెల్ఫేర్ సొసైటీతో కలిసి పలువురు అభాగ్యులకు బిర్యానీ పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలోని కార్యాలయంలో కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ చెట్లపల్లి మీనా సుఖేందర్ గౌడ్, నాయకులు నల్ల వెంకటేష్, చెట్లపల్లి దేవేందర్ గౌడ్, కాస రాజన్న, రమేషన్న, యువ నాయకులు సోమిడి ప్రశాంత్, మారంపల్లి రోషన్, బొండెల మినాంక్, జంగం మున్నా, పొట్ట ఆదర్శ్, దిలారి లక్ష్మీ నరసింహ, హర్ష రాజ్, కల్లెడ జీవన్, బాద రాజు, మణి సాకేత్ తదితరులు పాల్గొన్నారు

# లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాల్లో పాల్గొన్న మానాల

**కామ్మర్పల్లి ఏప్రిల్ 21(జనంసాక్షి)** మండలంలోని నల్లూరు గ్రామంలో మంగళవారం రోజున నిర్వహించిన లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాల్లో రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు రాష్ట్ర ప్రభుత్వం పైన ప్రజల పైన సంపూర్ణంగా ఉండి పాడిపంటలతో ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని ప్రత్యేక పూజాలు చేశారు.ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంకేట్ రవి,గ్రామ ఉప సర్పంచ్ ప్రసాద్,ఉప్లూర్ సర్పంచ్ ఎలగందుల శైలేందర్,కిషన్ సెల్ మండల అధ్యక్షులు బోనగిరి భాస్కర్,సర్పంచ్ రంజిత్, నాయకులు తిప్పిరెడ్డి శ్రీనివాస్,నరేందర్,బుచ్చి మల్లయ్య తదితరులు ఉన్నారు.



# వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

## బితూకం వేసిన మార్కెట్ చైర్మన్ కొమ్మిశెట్టి విజయ తిరుపతి, తాసిల్దార్ మారుతి రెడ్డి, సర్పంచ్ మల్లు గారి పద్మ



**గంభీరావుపేట ఏప్రిల్ 20 (జనం సాక్షి);** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో, వడ్ల కొనుగోలు కేంద్రాలును మంగళవారం రోజు ప్రారంభించారు, అందులో భాగంగా మండల కేంద్రంలోని నాయకమ్మ టెంపుల్ వద్ద మార్కెట్ చైర్మన్ కొమ్మిశెట్టి విజయ, తాసిల్దార్ మారుతి రెడ్డి, గంభీరావుపేట సర్పంచ్ మల్లు గారి పద్మ నర్సా గౌడ్,చేతుల మీదుగా ప్రారంభించారు, మార్కెట్ చైర్మన్ కొమ్మిశెట్టి విజయ మాట్లాడుతూ, రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా నేరుగా ఐకెపి సెంటర్ లోకి తీసుకువచ్చి ధాన్యాన్ని ఆరబెట్టి ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధరకు అమ్ముకోవాలని సూచించారు, తాసిల్దార్ మారుతి రెడ్డి మాట్లాడుతూ, రైతులు పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు వద్దకు తెచ్చి మద్దతు ధర పొందాలని, ధాన్యము ఆరబెట్టి ఐకెపి సెంటర్లకు తీసుకురావాలని తెలిపారు, సర్పంచ్ మల్లు గారి పద్మ మాట్లాడుతూ రైతులు కొనుగోలు సెంటర్లలో మాత్రమే వద్దను అమ్ముకోవాలని వారి ధాన్యాన్ని ఆరబెట్టి ప్రభుత్వం ఇస్తున్నటువంటి మద్దతు ధర పొందాలని తెలిపారుఈ కార్యక్రమంలో, పర్ష హనుమాన్లు, మహిళ సంఘ అధ్యక్షురాలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు,, ఏపీఎం జయసుధ, మహిళా సంఘాల సభ్యులు, రైతులు పాల్గొన్నారు

# శాతవాహన విశ్వవిద్యాలయంలో డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు




**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 21 ( జనం సాక్షి)** శాతవాహన విశ్వవిద్యాలయ పరిధిలో బిఏ, బీకాం, బీఎస్సీ, బిబిఏ ×× సెమిస్టర్ పరీక్షలు ఈరోజు (21-04-2026) ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సజావుగా నిర్వహించబడ్డాయి. ఈ పరీక్షలకు ఫీజు చెల్లించిన విద్యార్థుల సంఖ్య 13,414 కాగా, హాజరైన వారు 12,757 మంది ఉన్నారు. గైర్హాజరైన విద్యార్థుల సంఖ్య 655గా నమోదైంది. మాల్ ప్రాక్టీస్ కేసులు 2 నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.ఈ వివరాలను శాతవాహన విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి డా. డి. సురేష్ కుమార్ వెల్లడించారు.

# నవ నిర్మాణంలో భాగంగా చెరువుల పునరుద్ధరణ

## రామగుండం శాసనసభ్యులు ఎమ్మెస్ ఠాగూర్



**గోదావరిఖని, జనంసాక్షి :**రామగుండం నవ నిర్మాణంలో భాగంగా చెరువుల పునరుద్ధరణ చేపడుతున్నామని ఎం .ఎల్ .ఎ .ఎం ఎస్. రాజ్ ఠాకూర్ అన్నారు. అమృత్ 2.ా నిధులు రూ. 2.53 కోట్లతో రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని ప్రశాంత్ నగర్ మల్లపు రాణి కుంట,రూ 1.81 కోట్లతో మల్కాపూర్ బామశీడ్ల కుంట చెరువుల పునరుజ్జీవన పనులను నగర మేయర్ మహంకాళి స్వామితో కలిసి మంగళ వారం ఆయన ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పునరుజ్జీవన పనుల్లో భాగంగా చెరువుల సుందరీకరణతో పాటు స్థానికులకు ఆహ్లాదాన్ని అందించడానికి ఈ రెండు చెరువుల వద్ద గార్డెన్ , వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. మల్కాపూర్ , ప్రశాంత్ నగర్ లలోని లోతట్టు ప్రాంతాలు గతంలో వరద ముంపుకు గురై స్థానికులు అనేక ఇక్కట్లు ఎదుర్కున్నారని గుర్తు చేసుకున్నారు. మరో సారి వరద ముప్పు ఏర్పడకుండా కాలువల నిర్మాణంతో పాటు మేయర్ మహంకాళి స్వామి నేతృత్వంలో కాలువల్లో పూడిక తీత పనులు చురుగ్గా నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి పనులతో పాటు పేదలు ,మహిళల సంక్షేమానికి ప్రాధాన్యత నిస్తుందని అన్నారు. రామగుండంలో ఒకప్పుడు పవర్ ప్లాంట్ లలో కూలీలు గా పని చేసిన మహిళలు స్వంతంగా సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకొని యజమానులు గా మారేలా తమ ప్రభుత్వం ప్రోత్సాహిస్తున్నదని అన్నారు. రామగుండం నగరాన్ని వ్యాపార , విద్యా , వైద్య కేంద్రంగా తీర్చిదిద్దడమే కాకుండా ఉపాధి కల్పనా కేంద్రంగా కూడా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ చెరువుల పునరుజ్జీవన పనులతో పాటు మూడవ డివిజన్ కార్పొరేటర్ వడ్లూరి రవి అభ్యర్థన మేరకు మరో కోటి రూపాయల పనులను ఎం ఎల్ ఎ మంజూరు చేశారని అన్నారు. మే నెల రెండవ వారంలో ఈ నిధులతో మూడవ డివిజన్ లో రోడ్లు , కాలువలు నిర్మాణం ప్రారంభిస్తామని అన్నారు. నగరాన్ని సుందరీకరించడానికి ఒక ప్రక్క ప్రయత్నం జరుగుతుంటే రోడ్లు , కాలువల్లో చెత్త వేయడం సరికాదని అన్నారు. ప్రజలు సహకరించి చెత్తను బయట వేయకుండా మునిసిపల్ వాహనానికి అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య , కార్పొరేటర్లు వడ్లూరి రవి , వెంగళ బాపు , చిదురాల నాగరాజు , కొలని కవిత ,ధూళికట్ట సతీష్ ,పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం డి. ఇ.నర్సింహ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు భరోసానిచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్



**మంథని, ( జనంసాక్షి ) :** రైతు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రైతులకు భరోసానిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి., మంథని ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని శ్రీరాంనగర్, గంగాపురి, శ్రీపాద కాలనీ, అంగులూరు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. అలాగే సూరయ్యపల్లి, కాకర్లపల్లి, ఖానాపూర్, ఎక్లాస్ పూర్ కొనుగోలు కేంద్రాలను సర్పంచులు ఆర్ల నాగరాజు, కనవేన కొమురయ్య, సంగెం అరుణ–గట్టయ్య, బొడ్డు రజిత – శ్రీనివాస్ లు ప్రారంభించారు. అనంతరం లక్కెపూర్, తోట గోపయ్యపల్లి, గుమ్మునూర్, గాజులపల్లి, మైదుపల్లి కేంద్రాలను ఆయా గ్రామాల సర్పంచులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జిల్లా అధికారులను ఆదేశించడం జరిగిందని అన్నారు. నస్తూరుపల్లి లో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులు విడుదల చేయడం జరిగిందని అన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులకు అందుబాటులో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు యెల్లంకి వంశీధర్, మాచిడి రాజు గౌడ్, మద్దికట్ల స్రవంతి – రమేష్ బాబు, పెంటరీ రాజు, జంబోజు శ్రీమతి – సమ్మయ్య, సింగిల్ విండో మాజీ డైరెక్టర్లు ఆకుల రాజ బాపు, లెక్కల కిషన్ రెడ్డి, నాయకులు పేరవేన లింగయ్య, మంథని సత్యనారాయణ, ఆకుల శ్రీనివాస్, గుండా పాపా రావు, సేమంతుల ఓదెలు మెండె రాజయ్య, పెండ్లి ప్రభాకర్ రెడ్డి, ఆర్ల నారాయణ, మంథని శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్, కనవేన ఓదెలు, ప్రత్యూష, గోవిందుల రమేష్, భీముని వెంకట స్వామి, కెక్కర్ల మారుతి,రేపాక శ్రీనివాస్, గుంటుకు గణేష్, మహేష్,నారమల్ల శంకరయ్య, గుంజె సత్యనారాయణ, పర్షవేన మల్లయ్య, లింగమూర్తి, బిరుదు సమ్మయ్య, పెగడ రాజు, జంజర్ల శ్రావణ్, బూడిద రంజిత్, భాద్రపు శ్రీనివాస్, అప్పాల పర్వతాలు, మంథని సదానందం, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, రైతులు, హమాలీ సంఘం నాయకులు, సంఘ సిబ్బంది, పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల్లో టాస్క్ ఫోర్స్ అధికారుల తనిఖీ



**మల్లాపూర్,ఏప్రిల్ 21(జనంసాక్షి )** మండలంలోని మొగిలిపేట్ గ్రామంలోఎరువుల దుకాణాలను జిల్లా మరియు డివిజనల్ టాస్క్ ఫోర్స్ బృందం అధికారులు రాజుల నాయుడు దండ రమేష్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈపాస్ మెషిన్ ఎరువుల నిల్వలు, రికార్డులు, బిల్లులు తదితరాలను పరిశీలించారు. యాజమాన్యాలు యూరియాను వ్యవసాయేతర పనులకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వీరి వెంట మల్లాపూర్ వ్యవసాయ అధికారి లావణ్య ఉన్నారు.

# కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన

## చైర్మన్ తలారి రాణి నర్సింలు



**ముస్తాబాద్ ఏప్రిల్ 21 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండలంలోని రామలక్ష్మపల్లె , ఆవునూర్ తుర్కపల్లి గ్రామాల్లో ఐకెపి సెంటర్లను ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ తలారి రాణి నర్సింలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి , సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుల సంక్షేమం కోసం గత రెండున్నర సంవత్సరాలలో లక్ష కోట్లకు పైగా ఖర్చుపెట్టిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వం అన్నారు. రెండు లక్షల వరకు రుణమాఫీ కావచ్చు రైతు భరోసా బీమా మరియు సబ్సిడీలో వ్యవసాయ పనిముట్లు కావచ్చు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో రకాలుగా రైతులకు మేలు చేస్తున్న ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం మాత్రమే అన్నారుచివరి గింజ వరకు రాష్ట్ర ప్రభుత్వం కచ్చితంగా వడ్ల ను కొనుగోలు చేస్తుంది అన్నారు. కాళేశ్వరం కూలేశ్వరం అయినా కూడా దేశానికి అన్నం పెట్టే రాష్ట్రంగా ఈరోజు ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం ఉంది అన్నారు. రైతులు కూడా ఆలోచన చేసి పంట మార్పిడిలో ముందుండి సన్నవడ్లు కావచ్చు ఆయిల్ ఫామ్ పంటలో ప్రభుత్వం ఎన్నో రకాల సబ్సిడీలను కూడా అందిస్తుంది మరియు కూరగాయల సాగు వైపు కూడా రైతులు వెళ్లాలి అన్నారు.ఈ కార్యక్రమంలో రామలక్ష్మపల్ సర్పంచులు ఎల్లవ్వ, భాగ్య మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెలుముల రాశీరెడ్డి మాజీ జెడ్పిటిసి గుండం నర్సయ్య మండల ఉప సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు తాళ్ళ విజయ్ రెడ్డి మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్ జిల్లా నాయకులు కొండం రాజిరెడ్డి మిర్యాలకర్ శ్రీనివాస్ గ్రామ శాఖ అధ్యక్షులు నాగరాజు దుర్గా ప్రసాద్ బండారి సాయి మహిళా సమాఖ్య అధికారులు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# కృష్ణవేణిలో గ్రాడ్యుయేషన్ -డే ఘనంగా

## గోదావరిఖని బృందావన్ గార్డెన్‌లో విద్యార్థుల సందడి




**గోదావరిఖని, జనంసాక్షి:**స్థానిక కృష్ణవేణి విద్యాసంస్థల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు మంగళవారం అట్టహాసంగా నిర్వహించబడ్డాయి. బృందావన్ గార్డెన్‌లో జరిగిన ఈ వేడుకలకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.చిన్నారుల అద్భుత ఆరంభం:యూకేజీ.. 5వ తరగతి విద్యార్థులు ఆకట్టుకునే ప్రదర్శనలతో కార్యక్రమాన్ని ప్రారంభించి, ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. ముఖ్య అతిథుల సందేశం:ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ డే అనేది విద్యార్థుల జీవితంలో ఒక మైలురాయి అని తెలిపారు.విద్యార్థుల విజయాల్లో తల్లిదండ్రులు, గురువుల పాత్ర అపారమని కొనియాడారు.సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన చిన్నారులు: విద్యార్థులు నృత్యాలు, పాటలు..ఇతర సాంస్కృతిక ప్రదర్శనలతో అందరినీ మంత్రముగ్ధులను చేశారు.ప్రతిభకు గౌరవం :గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది.ఉపాధ్యాయులకు అభినంద నలుకార్యక్రమం ముగింపులో అకాడమిక్ ప్రిన్సిపల్ రామకృష్ణ, వివిధ బ్రాంచ్‌ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

# అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ



**ముస్తాబాద్ ఏప్రిల్ 21 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల తేర్లుమద్ది గ్రామంలో గ్రామ సర్పంచి బైతీ దుర్గవ్వ నవీన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ నిర్వహించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వివిధ కార్యక్రమాల గురించి వివిధ పార్టీల నాయకులు అంబేద్కర్ సంఘాల బాంధవులు సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, అంబేద్కర్ సంఘాల నాయకులు అంబేద్కర్ సంఘాల బాంధవులు గ్రామస్తులు పాల్గొన్నారు

## రాజ్యసభ ఎంపీ వేం నరేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన కూన గోవర్ధన్



మెట్ పల్లి, ఏప్రిల్, 21(జనం సాక్షి ) హైదరాబాద్ లో నూతనంగా రాజ్యసభ ఎంపీ గా నియమితులైన వేం నరేందర్ రెడ్డి మంగళవారం రోజున మర్యాద పూర్వకంగా కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ తెలిపారు.అనంతరం మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ కి సంబంధించిన వసతులు, మహిళలకు సంబందించిన టాయిలెట్లు,ప్లాట్ఫారం, సెడ్డు లను సంక్షన్ చేయాలని అదేవిధంగా మార్కెట్ ఆఫీస్ కి సంబంధించిన పెండింగ్ బిల్లులను ఇప్పించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూన సాయితేజ, తదితరులు పాల్గొన్నారు.

## సిరికొండ మండలంలో ముమ్మరంగా తనిఖీలు

సిరికొండ ఏప్రిల్ 21.(జనం సాక్షి). సిరికొండ మండలంలో న్యావనంది చౌరస్తా ప్రాంతంలో మంగళవారం సిరికొండ సబ్ ఇన్ స్పెక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వాహన దారులకు ట్రాఫిక్ నిబంధాలపై అవగాహనా కల్పిస్తూ,తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని సూచించరు.అలాగే లైసెన్స్, వాహన ఇన్సూరెన్స్ తదితర పత్రలు ఎల్లప్పుడు వెంట ఉంచుకోవాలని, మద్యం తాగి వాహనాలు నడపవద్దని హెచ్చరించారు.ఉళ్ళంగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేసారు. తాగి బండి నడిపితే పదివేలు జరిమానా తో పాటు జైలు శిక్ష కుడా అనుభవిస్తారని తెలియజేసారు.



# అకాల వర్షాలు రైతన్నలకు తీరని కష్టాలు

నిజామాబాద్ బ్యూరో, ఏప్రిల్ 21 (జనంసాక్షి) అన్నదాతల చెమటతో పండే పంటలు దేశానికి ఆహారాన్ని అందిస్తాయి. కానీ అకాల వర్షాలు ఆ చెమటను కన్నీటిగా మారుస్తున్నాయి. ఇటీవల అనేక ప్రాంతాల్లో పడిన వర్షాలు రైతుల పొలాలను ముంచి, పంటలను నాశనం చేశాయి. రైతు జీవితం నిరంతర పోరాటం రైతు విత్తనాలు వేసి, ఎరువులు వేసి, కూలీలను పెట్టి పంటను పెంచుతూ తన కష్టాన్ని మర్చిపోతాడు. కానీ వర్షాల దాడి వల్ల ఆ కష్టం ఒక్కసారిగా మట్టిపాలు అవుతుంది. అప్పుల భారంతో ఉన్న రైతు మరింత ఆందోళనలో పడతాడు. సమాజానికి సంకేతం రైతు ఆగం కేవలం అతని కుటుంబానికే కాదు, సమాజానికీ ప్రభావం చూపుతుంది. పంటలు నష్టపోతే మార్కెట్లో ధరలు పెరుగుతాయి. వినియోగదారులు అధిక ధరలు చెల్లించాల్సి వస్తుంది. అంటే రైతు సమస్యలు చివరికి ప్రజల సమస్యలుగా మారతాయి. ప్రభుత్వ బాధ్యత ప్రకృతి విపత్తులు అరికట్టలేనివి. కానీ వాటి ప్రభావాన్ని తగ్గించడం ప్రభుత్వ బాధ్యత. నష్టపరిహారం తక్షణమే అందించాలి, పంట బీమా క్లెయిమ్‌లు వేగంగా పరిష్కరించాలి, వాతావరణ సూచనలు రైతులకు సులభంగా చేరేలా చేయాలి, నీటి నిర్వహణ వ్యవస్థలు బలోపేతం చేయాలి, రైతు రుణభారం తగ్గించే విధానాలు అమలు చేయాలి. సమాజం పాత్ర ప్రభుత్వం మాత్రమే కాదు, సమాజం కూడా రైతుకు అండగా నిలవాలి. వినియోగదారులు రైతు ఉత్పత్తులను నేరుగా కొనుగోలు చేసే ప్రయత్నం చేయాలి. రైతు సమస్యలను అర్థం చేసుకుని, అతనికి మానసిక బలాన్ని ఇవ్వాలి. రైతు బతికితేనే దేశం బతుకుతుంది. అకాల వర్షాల వంటి విపత్తుల సమయంలో రైతులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత. రైతు ఆగం సమాజం మొత్తం ఆగమే. కాబట్టి రైతు సమస్యలను పరిష్కరించడం, అతనికి భరోసా ఇవ్వడం అత్యవసరమని ప్రతి ఒక్కరూ గుర్తెరుగాలి.



# దుబాయిలో అనారోగ్యంతో ఖాసీంపేట వాసి మృతి

గన్నేరువరం, ఏప్రిల్ 21 (జనంసాక్షి): పొట్ట కూటికోసం దుబాయ్ వెళ్లిన గన్నేరువరం మండలం లోని ఖాసీంపేట గ్రామానికి చెందిన వేదిర శ్రీనివాస్ వయస్సు (45) సంవత్సరాలు అనారోగ్యంతో మృతి చెందాడు. రెక్కాడితే డొక్కాడని ఆ కుటుంబం..పెద్దదిక్కు కోల్పోవడం తో ఏమిచేయాలో తెలియని పరిస్థితి, కడచూపు కూడా కరువవుందని దుఃఖ సాగరంలో మునిగిపోయింది ఆ కుటుంబం.. శ్రీనివాస్ దుబాయ్ లోని అబుదాబి లో కుక్ మాస్టర్ గా పనిచేస్తున్నాడు. అనారోగ్య సమస్యలతో మూడు నెలల నుండి దుబాయ్ లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈ నెల 18న శ్రీనివాసు మృతి చెందాడు.ఈ విషయాన్ని భార్య శ్రీలత కి సమాచారం అందించారు. దీంతో విదేశాంగ శాఖ ద్వారా దుబాయ్‌లోని భారత్ ఎంబసీ మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు సమాచారం.. మృతదేహాన్ని దుబాయ్ నుంచి హైదరాబాద్ కి బుధవారం లేదా గురువారం స్వగ్రామం ఖాసీంపేట గ్రామానికి చేరుకొనుంది.. శ్రీనివాస్ కి భార్యతోపాటు ఒక కూతురు ఉన్నారు. శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గన్నేరువరం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంప వెంకన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.



# రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం

## హాకా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి

చిగురుమామిడ ఏప్రిల్21(జనంసాక్షి): రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని,పంట పండించిన రైతన్నలు సంతోషంగా ఉండాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో హైదరాబాద్ అగ్రికల్చరల్ కో-ఆపరేటివ్ అసోసియేషన్ (హాకా) ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం రిబ్బన్ కట్ చేసి చైర్మన్ తిరుపతిరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రైతులు కష్టించి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్ లలో విక్రయించి 2389రూపాయల మద్దతు ధరను పొందాలని, సన్న వడ్లకు క్వింటలకు మరో 500బోనస్ ఇస్తుందని చెప్పారు. మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లి యుద్ధ ప్రాతిపదికన ధాన్యాన్ని తూకం వేసి మిల్లలకు తరలిస్తామని పేర్కొన్నారు.కొనుగోలు సెంటర్ వద్ద రైతులకు త్రాగునీరు,నీడ సౌకర్యంతో పాటు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతపూల నరేందర్ పటేల్,డిఎం కిష్టయ్య,ఉపసర్పంచ్ చింతపూల అనిల్ కుమార్ పటేల్,మండల వ్యవసాయ శాఖ అధికారి తాటిపెల్లి పున్నం చందర్ రెడ్డి,హాకా సెంటర్ ఇన్చార్జి పొన్నం తిరుపతి గౌడ్,వార్డు సభ్యులు నడిగోట్టు కిరణ్,ఎస్.కె ఉమర్,అందే తిరుపతి,తోట లక్ష్మణ్, బింగి స్వామి,అందే పూజ,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## ఇసుక మాఫియాపై ఉక్కుపాద నిందితులపై బైండోవర్

కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 21 ( జనం సాక్షి ) ఇటీవల అక్రమ ఇసుక రవాణా చేస్తూ పట్టుబడిన నగునూరి నాగరాజు, నగునూరి శ్రీనివాస్, దర్శనాల రాకేష్‌లను ఎమ్మార్వో ముందు హాజరు పరచి, ఇకపై ఎటువంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదని ఒక్కొక్కరిపై లక్ష రూపాయల పూచీకత్తుతో బైండోవర్ చేయడం జరిగింది. అలాగే, వీరితో కలిసి అక్రమ ఇసుక రవాణా చేస్తూ పట్టుబడిన బొమ్మ కిరణ్ ఇదివరకే ఇలాంటి కేసులో ఎమ్మార్వో ముందు బైండోవర్ చేయబడినప్పటికీ, ఆ నిబంధనలను ఉల్లంఘించి మళ్లీ అక్రమ ఇసుక రవాణాకు పాల్పడినట్లు తేలింది. దీంతో అతనిని మరోసారి లక్ష రూపాయల జరిమానా బౌండోవర్ నిమిత్తం ఎమ్మార్వో ముందు హాజరు పరచడం జరిగింది.ఇక నిందితులు ఉపయోగించిన ట్రాక్టర్లను జప్తు చేయడానికి మైనింగ్ శాఖకు సిఫార్సు చేయడం జరిగింది. పలుమార్లు అక్రమ ఇసుక రవాణాలో పట్టుబడిన కారణంగా వీరిపై సస్పెక్ట్ షీట్లు కూడా తెరవడం జరిగింది.అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని కరీంనగర్ రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.



# ఐదుసార్లు దొంగలకు ఓట్లు వేసినా, అభివృద్ధి మాత్రం శూన్యం

అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తానని పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు. మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి యొక్క హామీని నెరవేర్చి తిరిగి ఎమ్మెల్యేగా ఓటు అడగడానికి మీ వద్దకు వస్తానని లేకపోతే ఓట్లు అడగనని కరాకండిగా చెప్పేశారు. ఎస్సారెస్పీ స్థలాన్ని కాపాడడం కోసం 30 లక్షలతో కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని చేయించానని, అదే కాలనీ ప్రజలు త్రాగు నీరు రావడం లేదంటే బోర్వేసి మూడు రోజుల్లో కాలనీ ప్రజలకు త్రాగునీటిని అందజేస్తానని హామీ ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్‌కు వెంటనే పైప్ లైన్ పనులు ప్రారంభించాలని ఆదేశించారు. తాను గడప గడపకు ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకున్నానని, ఏ వార్డులో ఏ సమస్య ఉందో తనకు తెలుసునని, అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేస్తానన్నారు. శాంతినగర్ నుండి హనుమాన్ దేవాలయం వరకు బిటి రోడ్డు నిర్మాణం జరుగుతుందని తెలిపారు. సుల్తానాబాద్ ఊర పెద్ద చెరువును 15 కోట్లతో సుందరంగా తీర్చిదిద్దేందుకు పనులు మొదలు పెట్టాలని సూచించారు. మినీ ట్యాంక్ బండ్ తో పాటు బతుకమ్మ ఘాట్ నిర్మాణానికి సుల్తానాబాద్ ప్రజల సలహాల సూచనలతో నిర్మాణం చేస్తామని, మినీ ట్యాంకు బంఢ్ తో,పాటు రేలింగ్, వాకింగ్ ట్రాక్, లైటింగ్, బోటింగ్, ఏర్పాటు చేస్తానని, వీలైతే తీగల బ్రిడ్జి నిర్మాణానికి ప్రయత్నం చేస్తానని తెలిపారు. సుల్తానాబాద్ మున్సిపల్ ప్రజలు ఉల్లాసంగా ఉత్సాహంగా సాయంత్రం మినీ ట్యాంక్ బండ్ పై సేద తీర్చేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి ఒప్పించి మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు విజయరమణారావు స్పష్టం చేశారు. త్వరలో టెండర్లు పూర్తి చేసుకుని నిర్మాణ ప్రక్రియ వేగవంతంగా చేపట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని, తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన సిసి రోడ్ల వాగ్దానం నెల రోజుల్లో నిర్మాణ పనులు జరుగుతాయని, ఎండ తీవ్రత బాగా ఉండటంతో వాటర్ సమస్య వస్తుందని తెలిపారు. గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని ప్రజలను మోసం చేశారని, తాను మాత్రం ప్రజలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఐదు లక్షల రూపాయలు అందజేస్తున్నామని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని శ్రీరాములపల్లి వరకు 80 లక్షలతో డబుల్ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు స్పష్టం చేశారు. అంతేకాకుండా సుల్తానాబాద్ నడిబొడ్డున గల అతిథి గృహాన్ని త్వరలోనే ఎన్ని కోట్లయినా నూతనంగా నిర్మాణం చేస్తానని, సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయాన్ని అన్ని హంగులతో ఎన్ని కోట్లయినా 50 సంవత్సరాల వరకు చెదరకుండా ఉండేందుకు, నూతన మున్సిపల్ కార్యాలయాన్ని నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చారు. ఇకపోతే ఏమైనా అభివృద్ధి పనులు మిగిలి ఉంటే తన దృష్టికి తీసుకువస్తే ఇంకా రెండున్నర సంవత్సరాలలో అన్ని పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఇట్టి నిర్మాణ పనులు పూర్తి నాణ్యతతో చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావును మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, తహసిల్దార్ ఎండి బషీరుద్దీన్,మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు పడాల అజయ్ గౌడ్, కౌన్సిలర్లు గాదాసు మంజుల రవీందర్, ఈర్ల స్వరూప శేఖర్,గాజుల రాజమల్లు, కందునూరి సమత కుమార్, గరిగే శోభారాణి శ్రీనివాస్, బాకం సాయికిరణ్, ఉట్ల వర ప్రదీప్, చింతల రాజు, తొర్రి కొండ ప్రభాకర్, కల్వల శంకరమ్మ ఓదెలు, అమిరిశెట్టి శ్రావణి రాకేష్, సిద్ధ తిరుపతి, వేగోళం పద్మ అబ్బయ్యగౌడ్, తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు, మాజీ జిల్లా పరిషత్ సభ్యులు ఐల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నేత,దన్నాయక్ దామోదర్ రావు, రైతు సెల్ మండల అధ్యక్షులు పన్నాల రామన్న, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలుక సతీష్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, సర్పంచులు గుండేటి దేవేందర్, శ్రీరంగారావు, మేకల పోశం, గుడికందుల భాగ్యలక్ష్మి, నామని రాజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కుమార్ కిషోర్, మేం గాని శ్రీనివాస్, పన్నాల తిరుపతి, కల్వల శ్రీనివాస్, ధన్నా యక్ శ్రీనివాసరావు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మోబిన్, మాజీ వార్డ్ కౌన్సిలర్ నిషాద్ కాతూ న్ రఫిక్, అమిరిశెట్టి తిరుపతి, అమిరిశెట్టి రాజలింగం, నన్ను, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు రవీందర్, కందునూరి పోశం, దుగ్యాల సంతోషరావు, రౌతు సూరీ, ఆరెపల్లి కిరణ్, దేవేందర్, హేమన్ రాజు కొండ్ర ప్రణయ్, మామిడిపల్లి శ్రీకాంత్,ఆకుల రామన్న, తాహర్, చిలుక రాజేశం, ఆసంపల్లి కనకయ్య, గెల్లు భూమయ్య, దాసరి విజయ్, తో పాటు మెప్మా సిబ్బంది, సరస్వతి, మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్, సిబ్బంది, రమేష్ వెంకటేష్, మహేష్, తో పాటు, రెవెన్యూ, ఇరిగేషన్, టూరిజం, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్షల ఆధారిత ఎరువులు వాడాలి:డాక్టర్ కిరణ్ కుమార్

**సుల్తానాబాద్,ఏప్రిల్ 21(జనంసాక్షి) :**



భూసార పరీక్షలు చేయించిన అనంతరం వాటి ఫలితాల ఆధారంగా ఎరువులు వాడడం ద్వారా పెట్టుబడిని తగ్గించుకోవచ్చునని,రామగిరి కిల్లా శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. మంగళవారం కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి ఖిల్లా శాస్త్రవేత్త డాక్టర్ పిల్లి కిరణ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి పైడితల్లి ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మండలం లోని చిన్నకల్వల గ్రామంలో,సమగ్ర ఎరువుల యాజమాన్యం భూసార పరీక్ష ఆధారిత ఎరువుల వాడకంపై,రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ, విచక్షణ రహితంగా పంటలపై ఎరువులు వాడడం ద్వారా పంట పెట్టుబడి పెరగడంతో పాటు భూసారం దెబ్బతింటుంధని రైతులందరూ తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకుని వాటి ఫలితాల ఆధారంగా సిఫారసు చేసిన ఎరువులను వాడడం ద్వారా పెట్టుబడి తగ్గించుకోవడంతో, పాటుగా సూక్ష్మ పోషక లోపాలను అధిగమించ వచ్చునని రైతులకు తెలిపారు. ఈ సందర్భంగా, భూసార పరీక్షల కొరకు మట్టి నమూనాను సేకరించే విధానంపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ ప్రశాంత్,గ్రామ సర్పంచ్ ఏరుకొండ స్రవంతి రమేష్,ఉప సర్పంచ్, రైతులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 25న జాబ్ మేళా నిర్వహణ

## - జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు

**పెద్దపల్లి,ఏప్రిల్ 21(జనంసాక్షి) :**

జిల్లా లోని నిరుద్యోగ యువకులకు మెడ్ ప్లస్ కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు ఏప్రిల్ 25న శనివారం రోజున రూమ్ నెంబర్ 233 నూతన కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయం లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.మెడ్ ప్లస్ కంపెనీలో 40 ఫార్మాసిస్టు , 50 ఆడిట్ అసిస్టెంట్, 20 1 సెక్యూరిటీ గార్డు పోస్ట్ లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఏప్రిల్ 25న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో రూం నెంబర్.233 నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్దకాల్వల పెద్దపల్లి మొదటి అంతస్థులో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8985336947, 8121262441 ఫోన్ నెంబర్ లో నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు ఆ ప్రకటనలో తెలిపారు.

# ఎన్టిపిసిలో పునశ్చరణ..

# అభివృద్ధి శిక్షణా కార్యక్రమం ప్రారంభం..



**గోదావరిఖని, జనంసాక్షి :**

ఎన్టిపిసి..రామగుండం.. తెలంగాణ ఎస్టిపిఎస్ లోని ఎఫ్టీ..ఎంజీఆర్ వ్యవస్థల విశ్రాంత రైల్వే సిబ్బంది.. ఆపరేటింగ్ సిబ్బంది కోసం నాలుగు రోజుల పునశ్చరణ/అభివృద్ధి శిక్షణా కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆర్ అండ్ టి) చందన్ కుమార్ సమంత, సీనియర్ అధికారులు పాల్గొన్నవారి సమక్షంలో లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా, తెలంగాణ జీఎం (ఓ అండ్ ఎం) ముకుల్ రాయ్, రామగుండం జీఎం (ఓ అండ్ ఎం) మనీష్ అగర్వాల్, ఏజీఎం (సేఫ్టీ) సుప్రకాష్ చక్రవర్తి, హెచ్ఓహెచ్ఆర్ (ఆర్ అండ్ టీ ) సాగర్ రంజన్ సాహూ, ఎఫ్ టీ అధికారులతో కలిసి ఈ కార్యక్రమానికి హాజరై, శిక్షణా తరగతులలో చురుకుగా పాల్గొనవలసిందిగా పాల్గొన్నవారిని ప్రోత్సహించారు.2026 ఏప్రిల్ 20 నుండి 23 వరకు జరగనున్న ఈ శిక్షణా కార్యక్రమం, ఎఫ్టీ/ఏం జి ఆర్ ఆపరేటింగ్ సిబ్బంది కార్యాచరణ సామర్థ్యాన్ని, భద్రతా అవగాహనను.. నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. కొంకణ్ రైల్వేస్ అకాడమీకి చెందిన మేనేజర్ (టీ అండ్ డి) సూర్య శేఖర్ ఈ కార్యక్రమానికి అధ్యాపకులుగా వ్యవహరిస్తూ, కీలకమైన కార్యాచరణ భద్రతా అంశాలపై ప్రత్యేక శిక్షణా తరగతులను అందిస్తారు.ఈ చొరవ, తమ స్టేషన్లన్నింటిలో సామర్థ్య నిర్మాణం, జ్ఞాన భాగస్వామ్యం, సురక్షితమైన, సమర్థవంతమైన కార్యకలాపాలను నిర్ధారించడం పట్ల ఎన్ టి పి సి నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

# ముంజాకాయలు, కొబ్బరికాయలతో అభిషేకం

**ఎలిగేడు,ఏప్రిల్ 21(జనంసాక్షి) :**



పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం దుళికట్ట గ్రామంలో మంగళవారం గౌడ జాతి మూల పురుషుడు శ్రీ కంఠమహేశ్వర స్వామికి దూళికట్ట గౌడ సంఘం ఆధ్వర్యంలో బోనం వండి ముంజాకాయలు, కొబ్బరికాయలతో అభిషేకం పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్ష ఉపాధ్యక్షులు నరసయ్య గౌడ్, వెంకటేశం గౌడ్ లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కంఠమహేశ్వర స్వామికి ముంజకాయలతో అభిషేకం చేసి, పోదాడును గీయడం ఆనవాయితని తెలిపారు.ఈ సందర్భంగా గీతా కార్మికులు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా గౌడ కులస్తులు, గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని వేడుకున్నట్టుగా తెలిపారు.ఈ కార్యక్రమంలో గీతా కార్మికులు, గౌడ కులస్తులు, యువకులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా కృషి చేస్తాను..

## - రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్..

**గోదావరిఖని, జనంసాక్షి:**



రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మంగళవారం హనుమాన్ నగర్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్యా, సంక్షేమ మౌళిక వసతుల అభివృద్ధి సంస్థ ద్వారా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అడ్డగుంటపల్లి అదనపు తరగతి గది నిర్మాణం, పాఠశాల అభివృద్ధి పనులను ప్రారంభించారు.సుమారు రూ.25 లక్షల ఎస్ డి ఎఫ్.. డి ఎం ఎఫ్ టి నిధులతో చేపట్టిన ఈ అభివృద్ధి కార్యక్రమం ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించబడనుంది. ఈ పనులు పూర్తయ్యాక విద్యార్థులకు సౌకర్యవంతమైన తరగతి గదులు, మెరుగైన మౌళిక వసతులు అందుబాటులోకి రానున్నాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యా వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, రామగుండం మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతనే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### జైతాపూర్ సర్పంచ్ నాగుల రాజు గౌడ్



**ఎడపల్లి, ఏప్రిల్ 21 ( జనంసాక్షి ) :** మహిళా సాధికారతనే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అందులో భాగంగా ప్రతీ గ్రామంకు పది లక్షల రూపాయల చొప్పున మహిళా భవనాల నిర్మాణాల కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగిందని జైతాపూర్ సర్పంచ్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు నాగుల రాజు గౌడ్ స్పష్టం చేశారు. మంగళవారం ఎడిపల్లి మండలం జైతాపూర్ గ్రామంలో 10 లక్షల రూపాయలతో చేపట్టనున్న మహిళా భవన నిర్మాణ పనులను సర్పంచ్ నాగుల రాజు గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల అభివృద్ధి కోసం పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణాన్ని అందించడంతోపాటు కోట్లాది రూపాయల వడ్డీలేని రుణాలను అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ముఖ్యంగా డ్వాక్రా మహిళలు సమావేశాలు నిర్వహించుకునేందుకు నానా ఇబ్బందులు ఎదుర్కోవాల్సింది వస్తుందని అందులో భాగంగా బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో 10 లక్షల రూపాయలతో మహిళ భవన నిర్మాణాలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం జరిగిందన్నారు. తద్వారా మహిళలు తమ సమావేశాలను నిర్వహించేందుకు మహిళా భవనాలు ఎంతగానో దోహదపడతాయని మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అంతేకాకుండా మహిళల కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని దరితాపూర్ సర్పంచ్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు నాగుల రాజు గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భార్గవ్ ఆత్మ చైర్మన్ వాకలపూడి కృష్ణ, గ్రామ సంఘం అధ్యక్షురాలు పి పద్మ, కె శ్రీలక్ష్మి, వార్డ్ సభ్యురాలు జి మంజుల, సిహెచ్ భూలక్ష్మి, ఎన్ శ్రవంతి, ఎండి అల్తాఫ్, సీసీ భాస్కర్, వివోఏ శ్రీదేవి, శిరీష సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం సభను విజయవంతం చేసిన ప్రజలకు మంత్రి శ్రీధర్ బాబు కృతజ్ఞతలు



**మంథని, ( జనంసాక్షి ) :** మంథని నియోజక వర్గం పరిధిలోని భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నస్తురుపల్లి గ్రామంలో నిర్వహించిన రైతు భరోసా నిధుల విడుదల, సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు భారీగా హాజరై విజయవంతం చేసిన పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల ప్రజలకు రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంగళవారం ఓ ప్రకటనలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పై ప్రజలు చూపిస్తున్న విశ్వాసం తమకు మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు. అలాగే మంథని నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, మహిళా సోదరిమణులు, యూత్ కాంగ్రె స్ సోదరులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన జిల్లా అధికారులకు, సిబ్బందికి పోలీస్ శాఖ సిబ్బందికి వాలంటీర్స్ కు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలకు మంత్రి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. వారి సమన్వయం, క్రమశిక్షణ వల్ల కార్యక్రమం విజయవంతంగా పూర్తయిందని అభినందించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరి పాత్ర అభినందనీయమని .. ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

## ఫీల్డ్ అసిస్టెంట్‌ని పరామర్శించిన ఎంపీడీవో



**గన్నేరువరం, ఏప్రిల్ 21 (జనంసాక్షి):** గన్నేరువరం మండలంలోని ఖాసీంపేట గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీలత భర్త శ్రీనివాస్ ఈనెల 18న దుబాయ్ లో అనారోగ్యంతో మృతి చెందాడు. మృతదేహం కోసం కుటుంబ సభ్యులు ఎదురుచూస్తున్నారు. మంగళవారం గన్నేరువరం ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, గన్నేరువరం గ్రామ కార్యదర్శి వెంకట్ రెడ్డి పరామర్శించి బాధలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చారు. వీరి వెంట గ్రామ సర్పంచ్ కర్నే చంద్రయ్య, ఉపసర్పంచ్ సందవేణి ఐలయ్య,జంగపల్లి ఉప సర్పంచ్ మహంకాళి ప్రభాకర్ గ్రామస్తులు ఉన్నారు.

## విద్యార్థులు టీవీ ఫోన్‌కు దూరంగా ఉండాలి

### హీరోయిన్ గీత సింగ్



**కమ్మర్పల్లి ఏప్రిల్ 21(జనంసాక్షి ) :** మండల కేంద్రంలోని మిసిమి హై స్కూల్ లో పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు పార్టీ మరియు యూకేజీ విద్యార్థులకు స్నాతకోత్సవం మంగళవారం రోజున స్థానిక పద్మశాలి ఫంక్షన్లో ఘనంగా నిర్వహించడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ బాలి రవీందర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి హీరోయిన్ గీతా సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గీత సింగ్ మాట్లాడుతూ టీవీ స్మార్ట్ ఫోన్ లకు ఎక్కువ సమయం వినియోగించకుండా తగు జాగ్రత్తలు తల్లిదండ్రులు తీసుకోవాలని సూచించారు. సోషల్ మీడియా ఎక్కువగా ఉపయోగించే పిల్లలు చదువుకు శారీరక మానసిక ఆరోగ్యానికి దూరం అవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. మానసిక స్థితి సోషల్ మీడియా వల్ల విద్యార్థులు ఒంటరితనం మానసిక ఒత్తిడికి లోనవుతారని తద్వారా చదువు పట్ల పూర్తి అనాసక్తి తో నిర్లక్ష్యం చేస్తారని అన్నారు. పిల్లలు పాఠశాల నుండి ఇంటికి వచ్చిన తర్వాత తల్లిదండ్రులు ప్రతిరోజు కొంత సమయం పిల్లలతో గడపాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ బాలి రవీందర్ మాట్లాడుతు తమ పాఠశాలలో తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించడంతోపాటు క్రీడలు సాంస్కృతి కార్యక్రమాల్లో కూడా తమ విద్యార్థులు ఉన్నత ప్రతిభావంతులుగా నిల్వారని పేర్కొన్నారు. తమ పాఠశాలలో చదివిన ఇద్దరు అమ్మాయిలు ప్రస్తుతం సాఫ్ట్ వేరు ఉద్యోగాలుగా మంచి జీతంతో ఉన్నతమైన కంపెనీలో పనిచేస్తున్నారని ఈ సందర్భంగా బెస్ట్ పేరెంట్ గా వారి తల్లిదండ్రులైన శ్రావణ్ కుమార్ జయప్రద లను శాలువా తో సన్మానించడం జరిగిందని తెలిపారు. ఇలా మాపాఠశాలలో చదివి డాక్టర్స్,ఇంజినీర్స్ గా నేటి సమాజంలో మంచి పొజిషన్లో ఉన్నారని గుర్తు చేశారు. అలాగే విద్యార్థుల నృత్య ప్రదర్శన ఎంతో అలరించింది. ఈ కార్యక్రమంలో బడ్జెట్ స్కూల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ షఫీ జిల్లా గౌరవ అధ్యక్షులురాలు చతుర్వగిరి,లక్ష్మి,రిటైర్డ్ యం డి వో భూమేశ్వర్,పాఠశాల ప్రధానోపాధ్యా విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నందిపేట్‌లో ప్రభుత్వ పూర్వ ప్రాథమిక విద్య స్కూల్ ప్రారంభం



**నందిపేట్ ఏప్రిల్ 21 జనం సాక్షి:** మండల కేంద్రం ప్రాథమిక పాఠశాల తెలుగు మీడియం లో మంగళవారం పూర్వ ప్రాథమిక విద్య ప్లే స్కూల్ ను స్థానిక సర్పంచ్ ఎర్రం సిలిండర్ లింగం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిలిండర్ లింగం మాట్లాడుతూ….. నందిపేట మండల కేంద్ర ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్య ప్లే స్కూల్ ను ఈరోజు నుండి సంపూర్ణంగా ప్రారంభించడం జరిగిందని. ప్రతి ఒక్క విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవాల్సిందేనని ఎందుకంటే ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు కలరని అందుకే ప్రభుత్వ పాఠశాలల ఆజరుశాతాన్ని పెంచేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో సదుపాయాలను కలిగిస్తుందని గుర్తు చేశారు. విద్యార్థులు ప్రైవేట్ స్కూళ్లలో చదువుకునేందుకు మొగ్గు చూపుతున్నారంటే దానికి కారణం అక్కడ మంచి మంచి సదుపాయాలు ఉండడమేనని, అందుకే ప్రభుత్వ పాఠశాలలు కూడా ప్రైవేటు పాఠశాలలను ఢీకొనే విధంగా ఏ ఒక్క విషయంలో కూడా వెనకడుగు వేయకుండా అన్ని సదుపాయాలను కల్పిస్తుందని తెలిపారు. ఈ ప్లే స్కూల్లో కూడా చిన్న పిల్లలకు రెండు మూడు లక్షల రూపాయలను ఖర్చుపెట్టి మరి మంచి మంచి ఆట వస్తువులను, స్కూల్ డ్రెస్‌టై బెల్ట్, షూలు, చదువుకు సంబంధించిన కొత్త కొత్త పరికరాలు, చిన్నపిల్లలను ఆకర్షించేందుకు కార్టూన్ పెయింటింగ్ లను వేయించడం జరిగింది అన్నారు. తల్లిదండ్రులు ఈ యొక్క సదుపాయాలను ఉపయోగించుకొని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. ఎంఈఓ అవధూత గంగాధర్ మాట్లాడుతూ… నందిపేట మండలానికి రెండు ప్రీ ప్రైమరీ పాఠశాలలు మంజూరు అయినాయని, ఒకటి ఐలాపూర్ కాగా రెండవది నందిపేట మండల కేంద్రా ఈ పాఠశాలదని, ఈ పాఠశాల కొరకు ఒక టీచర్ను ఒక ఆయాను నియమించడం జరిగిందని, పిల్లల ఆట, చదువుకునే వస్తువుల కొరకు రెండు లక్షల రూపాయలను, మంచి పెయింటింగ్ కొరకు లక్ష రూపాయలను, స్కూల్ డ్రెస్ లాంటి విద్యార్థుల సౌకర్యార్థం 50 వేల రూపాయలను మొత్తంగా 3,50,000 దాకా మంజూరు చేయడం జరిగిందని, తెలిపారు. ఈ పాఠశాల ప్రైమరీ పాఠశాల ఆధ్వర్యంలో నడుస్తుందని ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ మూడు, నాలుగు సంవత్సరాల పిల్లలను ఈ ప్రీ ప్రైమరీ పాఠశాలకు పంపించాలని కోరారు. పి ఆర్ టి యు జిల్లా కార్యదర్శి కిషన్ సార్, పి ఆర్ టి యు మండల అధ్యక్ష కార్యదర్శులు భూషణ్, రమేష్, జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజుల, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లన్న, ప్రీ ప్రైమర్ టీచర్ రసజ్ఞ, ఉపాధ్యాయ బృందం,నాయకులుగా నాగేశ్వర్ గంగాధర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి సిపిఐ నాయకులు విజ్ఞప్తి



**గన్నేరువరం, ఏప్రిల్ 21 (జనంసాక్షి):** గన్నేరువరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాయకులు మాట్లాడుతూ మండల కేంద్రంలో పొద్దుతిరుగుడు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. కేంద్రాలు లేక రైతులు దూర ప్రాంతాలకు తీసుకవెళితే అధిక భారం పడుతుంది అని అన్నారు, దళారులకు విక్రయించడంతో నష్టపోతున్నారని ప్రభుత్వం చొరవ చూపి పొద్దుతిరుగుడు కేంద్రాలు ఏర్పాటు చేస్తే భవిష్యత్తులో చాలామంది రైతులు ముందుకు వచ్చి పొద్దు తిరుగుడు పంట రైతులు పండించడానికి ముందుకు వస్తారని అన్నారు. ప్రభుత్వం మండలంలో పొద్దు తిరుగుడు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు కాంతల అంజిరెడ్డి, మండల కార్యదర్శి చొక్కల శ్రీశైలం, సహాయ కార్యదర్శి కూన మల్లయ్య, గన్నేరువరం మండల శాఖ కార్యదర్శి బోయిని మల్లయ్య, మండల నాయకులు ఎండి నయీమ్, రాపోలు రాజమల్లు, బుట్ల భాస్కర్, చొక్కల కొమరయ్య, తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ ఎర్త్ డే సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన పోస్టర్ ఆవిష్కరణ

**- కలెక్టరేట్ పరిపాలన అధికారి బండి ప్రకాష్**

**- ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో పోస్టర్ ప్రదర్శనకు ఆదేశాలు**

**పెద్దపల్లి,ఏప్రిల్ 21(జనంసాక్షి) :**
జాతీయ ఎర్త్ డే సందర్భంగా పెద్దపల్లి కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక పోస్టర్‌ను ఆవిష్కరించినట్లు జిల్లా కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి శ్రీ బండి ప్రకాష్ తెలిపారు. ఈ పోస్టర్‌ను నేషనల్ గ్రీన్ క్రాప్స్ (ఎన్ జి సి), పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సంయుక్తంగా రూపొందించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ పరిపాలన అధికారి బండి ప్రకాష్ మాట్లాడుతూ పర్యావరణ సంరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. చెట్ల పెంపకం, నీటి సంరక్షణ, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు వంటి అంశాల్లో ప్రతి ఒక్కరూ చైతన్యంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, హరిత వాతావరణాన్ని అందించేందుకు సమాజంలోని అన్ని వర్గాలు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ పోస్టర్‌ను జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, గ్రామ పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల వద్ద ప్రదర్శించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద, అకాడమిక్ మానిటరింగ్ అధికారి పి.ఎం. షేక్, ఎస్సీ వెల్ఫేర్ అధికారి రవీందర్, ఎస్టీ వెల్ఫేర్ అధికారి, జిల్లా పరీక్షల అధికారి శ్రీ హనుమంతు, జి.సి.డి.ఓ అధికారి కవిత, నేషనల్ గ్రీన్ క్రాప్స్ జిల్లా కోఆర్డినేటర్ గూళ్ల అంజన్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# నెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

**- ప్రభుత్వం కల్పించిన వెసులుబాటు సద్వినియోగం చేసుకోవాలి**

**- హౌసింగ్ పీడీ రాజేశ్వర్**

**పెద్దపల్లి,ఏప్రిల్ 21(జనంసాక్షి) :**
మొదటి విడతలో మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు చివరి దశ నిర్మాణ పనులు నెలాఖరులోగా పూర్తి చేసుకునేలా దృష్టి సారించాలని పెద్దపల్లి జిల్లా హౌసింగ్ పీడీ రాజేశ్వర్ ఆదేశించారు. ప్రాజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి మండలం దేవునిపల్లి, అప్పన్నపేట, గోపయ్యపల్లి, కనగర్తి, బ్రాహ్మణపల్లితోపాటు పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయడానికి సూచనలు, సలహాలు అందించారు. రాష్ట్ర ప్రభుత్వం కొన్ని నిబంధనలు సదలించిన దృష్ట్యా లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించారు. చివరి దశలో ఇంటి బయట ప్లాస్టింగ్ పనులు పూర్తి చేసి, బయటి తలుపులు బిగించుకొని, బయటి గోడలకు రంగు వేసి గృహ ప్రవేశాలు చేసుకుని బిల్లు పొందే వెసులుబాటు కల్పించారని వివరించారు. నివాసయోగ్యంగా ఉండేలా ఇండ్ల నిర్మాణ పనులు తక్షణమే పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇంటి పనులు పూర్తి చేసిన లబ్దిదారులకు వెంటనే చివరి బిల్లులు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఇండ్ల నిర్మాణాలు ఆలస్యం అయితే ఇబ్బందులు పడతారని, అలా కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత లబ్దిదారులదేనన్నారు. ఇండ్ల నిర్మాణాలు 100 శాతం పూర్తయ్యేలా నిత్యం గృహనిర్మాణ శాఖ అధికారులు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో హౌసింగ్ డిఈ పరమా చారి, ఏఈ రహమాన్, పంచాయితీ కార్యదర్శులు, లబ్దిదారులు పాల్గొన్నారు.



# పెద్దపల్లిలో హత్య

**- కుటుంబ కలహాలే కారణం**



**పెద్దపల్లి,ఏప్రిల్ 21(జనంసాక్షి) :**
పెద్దపల్లి పట్టణంలోని ఈద్గా కాలనీలోనీ సయ్యద్ జాబేర్(45) సంవత్సరాలు హత్యకు గురయ్యాడు. మృతుడు కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడు,. మృతునికి ఇద్దరు భార్యలు. మొదటి భార్యతో ఎనిమిది సంవత్సరాల క్రితం విడాకులు అయినాయి. మొదటి భార్యకు ఒక కొడుకు. మొదటి భార్య సోదరిని రెండు సంవత్సరాల క్రితం రెండవ వివాహం చేసుకున్నాడు. ఆమెకు ఒక కొడుకు,ఒక కూతురు. మృతుడు కూలీ పని చేస్తూ వచ్చిన డబ్బుతో మద్యానికి బానిసై రెండవ భార్యతో గత కొంత కాలంగా గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో సోమవారం రాత్రి కూడా గొడవ జరిగగా మృతుని కుమారుడు ఆజీస్, భార్య సభిహ బేగం నువ్వు ఎవరు చెప్పినా వినడం లేదని ఆగ్రహంతో ఇటుక పేల్ల తో తలపై మోది హత్య చేశారు. మృతుని సోదరుడు సయ్యద్ సలీం ఫిర్యాదు మేరకు పెద్దపల్లి టౌన్ ఎస్ఐ జె. లక్ష్మన్ రావు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టినట్లు తెలిపారు.

# నేతకాని సామాజికవర్గం ఉనికిని కాపాడాలి

**పెద్దపల్లి, ఏప్రిల్ 21 (జనంసాక్షి) :**




తెలంగాణలో సుమారు 15 లక్షల జనాభా కలిగిన నేతకాని సామాజికవర్గానికి ప్రభుత్వ గెజిట్ గణాంకాల వల్ల తీవ్ర అన్యాయం జరుగుతోందని నేతకాని సంఘం జిల్లా అధ్యక్షులు గొల్లె రాజకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తమ సామాజిక వర్గం 15 లక్షల మంది ఉన్నప్పటికీ ప్రభుత్వ రికార్డుల్లో కేవలం ఒక లక్షా 30 వేల మందిగా చూపడం దారుణమన్నారు. గత ప్రభుత్వాల కాలంలో ఎస్సీ జాబితాలో కాలమ్ నంబర్ 22లో తమ జనాభా వివరాలు స్పష్టంగా ఉండేవని, ప్రస్తుతం గెజిట్‌లో తమ జాతి ఉనికినే కనుమరుగు చేసేలా గణాంకాలను పొందుపరిచారని ఆయన మండిపడ్డారు. తక్షణమే నేతకాని సామాజిక వర్గంపై సమగ్ర సర్వే నిర్వహించి వాస్తవ జనాభా ప్రాతిపదికన గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జనాభా సంఖ్యను తక్కువగా చూపడం వల్ల తమ జాతి బిడ్డలు విద్య, ఉద్యోగ, రాజకీయ అవకాశాల్లో తీవ్రంగా వెనుకబడిపోతున్నారని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంలో తక్షణమే జోక్యం చేసుకుని నేతకాని జాతిని గెజిట్‌లో సముచితంగా చేర్చి న్యాయం చేయాలని కోరారు. తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించని యెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు మంచినీళ్ల బాబునాథ్, దుర్గం జగన్, గోదావరి శ్రీనివాస్, మాదాసు సుధాకర్, దుర్గం కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ కౌన్సిలర్లకు కు సన్మాన కార్యక్రమం

పెద్దపల్లి,ఏప్రిల్ 21(జనంసాక్షి) : కూనారం రోడ్డు లో గల డబల్ బెడ్ రూంల నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య,వైస్ చైర్ పర్సన్ ముస్కాన్ నాజ్ నాయర్ అలీ,కౌన్సిలర్లు వెన్నం సుజాత,ఈర్ల స్వరూపను శాలువా, పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు అక్కడ ఉన్న సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకురావడం జరిగింది చైర్మన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే విజ్జన్న నాయకత్వంలో ఇప్పటికె చందపల్లి మరియు రాంపల్లి డబల్ బెడ్ రూంల వద్ద రోడ్లు,మురికి కాలువల నిర్మాణం చేపట్టడం జరిగిందనీ శానిటేషన్ పనులు ఒక్కటి రెండు రోజుల్లో మొత్తం పూర్తి చేస్తామని కరెంట్ ఫోల్స్ మరియు వీధిదీపాలు ఏర్పాటు చేస్తామని అన్నారు అతిత్వరలోనే పెండింగ్ లో ఉన్న ఇంటర్నల్ రోడ్లు కూడ పూర్తి చేస్తామని అన్నారు ఇక్కడ డబల్ బెడ్ రూం లో నివసిస్తున్న నిరుపేద కుటుంబలు అయిన ఈరోజు ఇంత పెద్ద ఎత్తున సన్మాన కార్యక్రమం నిర్వహించడం చాల సంతోషంగా ఉంది అని తెలిపారు .ఈసందర్భంగా ప్రతిఒక్కరికి పేరు పేరున ధన్యవాదలు తెలియజేసారు ఈకార్యక్రమంలో డబల్ బెడ్ రూంల నిర్వహణ కమిటీ అధ్యక్షులు సిరిశెట్టి శ్రీనివాస్,వడ్డే సంపత్, ఉప అధ్యక్షులు గడ్డం రవి,జీడీ కిరణ్, సెక్రటరీ మిట్టపల్లి శ్రీనివాస్, సభ్యులు సాబీర్ పాషా, అజ్మాత్, లక్ష్మణ్, కనకయ్య, శ్రీనివాస్,సతీష్ తదితరులు పాల్గొన్నారు...






# కొదురుపాకలో ఉచిత వైద్య శిబిరం

**సుల్తానాబాద్,ఏప్రిల్ 21(జనంసాక్షి) :**
గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో కొదురుపాక గ్రామపంచాయతీలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కరీంనగర్‌కు చెందిన మెడికవర్ ఆసుపత్రి సహకారంతో ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ ఉత్తమ కుమారి, ఉప సర్పంచ్ కోదాటి తిరుపతిరావు పాలకవర్గం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. శిబిరంలో గ్రామ ప్రజలకు వైద్యులు పలు రకాల పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సాధారణ వైద్య పరీక్షలతో పాటు రక్తపోటు, చక్కెర వంటి పరీక్షలు నిర్వహించడంతో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై సేవలు పొందారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉత్తమ కుమారి మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణ తమ ప్రధాన బాధ్యతగా భావిస్తున్నామని, అదే ఉద్దేశంతో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉప సర్పంచ్ కోదాటి తిరుపతిరావు మాట్లాడుతూ గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలను తరచూ నిర్వహించేందుకు కృషి చేస్తామని అన్నారు. శిబిరంలో డాక్టర్ నాగరాజు, గుర్రపు కిరణ్ తదితర వైద్యులు పాల్గొని రోగులకు సేవలు అందించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను సన్మానించిన సంతోష్

**సుల్తానాబాద్,ఏప్రిల్ 21(జనంసాక్షి) :**
వరి ధాన్య కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి విచ్చేసిన, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావును సహకార సంఘ పర్సన్ ఇంచార్జి వెంకటేశ్వర్లు, సంఘ సీఈవో బూరుగు సంతోష్ ఘన స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు.



# మరుగుదొడ్ల నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకోండి

**జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఇరికి మహేష్**

**యైటింక్లయిన్ కాలని ఏప్రిల్ 21 (జనంసాక్షి) :**



ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల మరుగుదొడ్ల నిర్మాణం కోసం అన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఇరికి మహేష్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మరుగుదొడ్ల నిర్మాణానికి అవకాశం ఉన్న 2,19,000 ఇళ్లకుగాను ఒక ఇంటికి 12000 చొప్పున ఆర్థిక సహాయం అందించనున్నట్లు ప్రజా ప్రభుత్వం తెలిపిందని ఆయన తెలిపారు. సంబంధిత ఆర్థిక సహాయం డైరెక్ట్ బెనిఫిట్స్ స్కీం కింద లబ్ధిదారుని అకౌంట్లో చేరుతుందన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లతోపాటు కమ్యూనిటీ మరుగుదొడ్ల నిర్మాణానికి కూడా 7వేల సామూహిక మరుగుదొడ్లకు ప్రభుత్వం గ్రేట్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. ముఖ్యంగా కమ్యూనిటీ మరుగుదొడ్లు మహిళా సంఘాలకు వాటిని నిర్మించుకోవడానికి ఒక్కొక్క కమ్యూనిటీ హాల్ సెంటరుకు 3 లక్షల నిధులు కేటాయించినట్లు రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిందన్నారు. అర్హులైన వారు మరుగుదొడ్డి నిర్మాణం కోసం అన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని, అన్‌లైన్ చేసుకోలేని వారు గ్రామ పంచాయితీ కార్యదర్శులను సంద్రించాలన్నారు.

# హిందూ సమ్మేళనం విజయవంతం

**సిరికొండ ఏప్రిల్ 21 (జనంసాక్షి)**



సిరికొండ మండలం పెద్దవాల్గోట్ గ్రామంలో మంగళవారం (21/4/26) రోజున సాయంత్రం 5 గం. లకు హిందూ సమ్మేళనం కార్యకమాన్ని జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం తో ప్రారంభించారు. సర్పల్లి తాండ, పెద్దవాల్గోట్, చిన్న వాల్గొట్, పోతునుర్,న్యావనంది, నర్సింగ్ పల్లి, రావుట్ల, గ్రామాలు వాల్గొట్ ఉపమండలం గా నిర్వహిస్తున్న ఈ సమ్మేళనం కి పెద్ద ఎత్తున హిందువులు హాజరు అయ్యారు.. ఇట్టి కార్యక్రమం లో శ్రీ శ్రీ శ్రీ అనంతనందగిరి స్వామీజీ గారు ముఖ్య అతిధిగా వక్తలు శ్రీ దాసరి గంగాధర్ గారు, శ్రీమతి యార్లగడ్డ నీలవేణి గారు తమ ప్రవచనాలతో హిందువుల మదిలో భక్తి భావం పెంపొదించారు. హైందవ సంక్షేమమే భారత సంక్షేమమై -భారత సంక్షేమమే విశ్వ కళ్యాణం, సంఘటిత హిందూ సమాజ నిర్మాణమే ధ్యేయంగా ప్రారంభమైన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ తన 100 సం!!ల ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా దేశమంతటా హిందూ సమ్మేళనంకి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం వక్తల ప్రవచనలు. అనంతరం భోజన కార్యక్రమలతో ఈ గొప్ప కార్యక్రమం ముగింపు చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో పాల్గొని హిందు సమ్మేళన్నని విజయవంతం చేసిన హిందూ బంధువులందరికి ధన్యవాదములు తెలిపిన అధ్యక్షులు తలకట్ల గంగారెడ్డి. మరియు వాల్గొట్ ఖండ సమస్త హిందూ బంధువులు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా సాంబారి బాబు నియామకం

### మూడు దశాబ్దాలకు పైగా కాంగ్రెస్ పార్టీలో సేవలు..

### తన నియామకానికి సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపిన బాబు..



**చిగురుమామిడ ఏప్రిల్21(జనంసాక్షి):**
కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా మండలంలోని చిన్న ములకనూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ఉపసర్పంచ్ సాంబారి బాబును నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు మేడిపల్లి సత్యం నియామక పత్రం జారీ చేశారు.మూడు దశాబ్దాలకు పైగా కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ గల నాయకుడిగా,కార్యకర్తగా పనిచేస్తూ పార్టీ అధికారంలో లేనప్పుడు సైతం పార్టీకి విధేయుడుగా సాంబారి బాబు పని చేశారు.చిన్నముల్కనూర్ గ్రామాన్ని కెసిఆర్ దత్తత తీసుకున్న తరుణంలో సైతం ఉపసర్పంచ్ గా బాబు కాంగ్రెస్ పార్టీలోనే పనిచేశారు.ఎన్ని ఒడిదొడుకులు,ఇబ్బందులు ఎదురైనా కాంగ్రెస్ పార్టీని మాత్రం వీడలేదని బాబు సేవలను గుర్తించిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,జిల్లా అధ్యక్షుడు మేడిపల్లి సత్యం జిల్లా కార్యదర్శిగా తనను నియమించారని వారికి కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు ప్రతి గడపకు అందేలా తన వంతు కృషి చేస్తానని బాబు పిఆర్వీ న్యూస్ కు తెలిపారు.పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు నాయకుడికి గుర్తింపు తప్పకుండా ఉంటుందని,కార్యకర్తలు ఎవరు అధైర్య పడకుండా ముందుకు వెళ్లాలని బాబు కోరారు. సాంబారి బాబు జిల్లా కార్యదర్శిగా నియమకం కావడం పట్ల సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున శుభాకాంక్షలు వెలువెత్తుతున్నాయి.

# ప్రైవేటు బడి వద్దు గవర్నమెంట్ బడి ముద్దు

## భూషణరావుపేటలో బడిబట కార్యక్రమం

**కథలాపూర్ ఏప్రిల్ 21(జనంసాక్షి)**
విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరుతూ మంగళవారం జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం భూషణరావుపేట గ్రామంలో బడిబట కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రధానోపాధ్యాయులు నల్ల రాజయ్య, పిట్టల రాజేందర్, ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు న్యాయమైన విద్య లభిస్తుందని విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ దుస్తులు అందజేస్తామని మరియు పౌష్టికాహారం అందిస్తామని తెలిపారు. విశాలమైన తరగతి గదులు విద్యాబోధన జరుగుతుందని ప్రతి ఒక్క తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాల ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బద్ధ మహేందర్, ఉపసర్పంచ్ గంగా పోచయ్య, వార్డు మెంబర్లు శ్రీగద్దె అరుణ్, ఎండీ మైదిన్, కార్యదర్శి గఫూర్, అంబల అశోకు,మహేష్ , శ్రీ గద్దె శ్రీకాంత్, కిషోర్,రామకృష్ణ, గంగుల శ్రీను, పిల్లల తల్లిదండ్రులు మరియు ప్రభుత్వ పాఠశాల సిబ్బంది టీచర్స్ పాల్గొన్నారు.



# వీణవంక ,కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా వావిలీల సత్యనారాయణ

**వీణవంక ఏప్రిల్ 21 (జనంసాక్షి)**
వీణవంక కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ డిసిసి బలోపేతమే లక్ష్యంగా పార్టీ అధిష్టానం కీలక నిర్ణయం తీసుకుంది.వీణవంక మండలంలోని కిష్టంపేట గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు వావిలీల సత్యనారాయణ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ పార్టీ వర్గాలు ఉత్తర్వులు జారీ చేశాయి.?దశాబ్ద కాలంగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి,క్షేత్రస్థాయిలో పార్టీ అభివృద్ధికి ఆయన అందిస్తున్న సేవలను గుర్తించిన పార్టీ నాయకత్వం ఈ బాధ్యతను అప్పగించింది.తన నియామకం పట్ల నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి వావిలీల సత్యనారాయణ కృతజ్ఞతలు,హర్షం వ్యక్తం చేశారు.తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకుజిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:"పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయ కుండా, జిల్లాలో కాంగ్రెస్ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ కార్యకర్తలను సమన్వయం చేసుకుని ముందుకు సాగుతా నన్నారు.



**శుభాకాంక్షల వెల్లువ**

వావిలీల సత్యనారాయణ నియామకం పట్ల వీణవంక మండల నాయకులు, హుజురాబాద్ నియోజకవర్గ కార్యకర్తల జిల్లా ముఖ్య నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# తెలంగాణ జాగృతిలోనికి కండువా కప్పి ఆహ్వానించిన కవిత

**ముస్తాబాద్ ఏప్రిల్ 21( జనంసాక్షి)**
ముస్తాబాద్ మండలంలోని పలు గ్రామాల యువకులు పలు రాజకీయ పార్టీల నాయకులు తెలంగాణ జాగృతి ముస్తాబాద్ మండల ఇన్చార్జి ఎడ్ల రమేష్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా నియోజకవర్గ ఇన్చార్జి వరద సతీష్ కుమార్ తొ కలిసి రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలనీ, కొండాపూర్ గ్రామానికి చెందిన బీఎస్పీ జిల్లా నాయకులు మార్వాడి దేవరాజు అలాగే మోహినికుంట గ్రామానికి చెందిన మాజీ మండల ఉపాధ్యక్షులు పల్నాటి కుమార్ బిఆర్ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు శీలం సంజీవ్ ప్రస్తుత వార్డు సభ్యులు ఎడ్ల మారుతి కళాబృందం నుండి గాయకులు మరిపెల్లి మనోహర్ సిరిసిల్ల రమేష్ స్వప్న నవ్య హైదరాబాదు తెలంగాణ జాగృతి కార్యాలయంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేతుల మీదుగా కండువా కప్పి జాగృతిలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్ధ సతీష్ కుమార్ మాట్లాడుతూ కల్వకుంట్ల కవితక్క చేస్తున్న కార్యక్రమాలకు



ఆకర్షితులై కవితక్క సామాజిక తెలంగాణ లక్ష్యంగా చట్టసభల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని 33% మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో ఆమె చేస్తున్న పోరాటానికి ఆకర్షితులై కొత్తగా ఏర్పాటు చేయబోయే తెలంగాణ జాగృతి కొత్త పార్టీలో చేరడం కోసం పెద్ద ఎత్తున రాజన్న సిరిసిల్ల జిల్లా లోని పలు గ్రామాల నుండి బిఆర్ఎస్ కాంగ్రెస్ బిజెపి పార్టీల నుండి పెద్ద ఎత్తున కవిత ఆధ్వర్యంలో జాగృతి లో చేయడం జరుగుతుంది కాబట్టి రాబోయే రోజుల్లో తెలంగాణ జాగృతి కొత్త పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ కవిత సీఎం కావాలని ఆకాంక్షిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో పెద్ద ఎత్తున విద్యార్థులు మహిళలు యువకులు నిరుద్యోగులు, పెద్ద ఎత్తున జాగృతిలో చేరాలని ఈ సందర్భంగా పిలుపు నివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మండల ఇన్చార్జి కదిరి భాస్కర్ గౌడ్ నాయకులు ఓర్సు అశోక్ లు పలు గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రశాంత్ నగర్ చెరువు పునరుద్ధరణకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ శ్రీకారం

## 253 లక్షలతో అభివృద్ధి పనుల ప్రారంభం

**గోదావరిఖని, జనంసాక్షి:** రామగుండం నగర అభివృద్ధి దిశగా మరో ముఖ్యమైన అడుగు ముందుకుపడింది. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని ప్రశాంత్ నగర్ చెరువు పునరుద్ధరణ పనులకు రామ గుండం నియోజకవర్గ శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మంగళవారం ఘనంగా శంకు స్థాపన చేశారు. సుమారు ?253 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఈ అభివృద్ధి కార్య క్రమం, ప్రాంతీయ ప్రజలకు దీర్ఘకాల ప్రయో జనాలను అందించనుంది. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూచెరువులు కేవలం నీటి నిల్వ కేంద్రాలు మాత్రమే కాకుండా పర్యావరణ సమ తౌల్యానికి మూల స్తంభాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. చెరువుల పునరుద్ధరణ ద్వారా భూగర్భ జలాల మట్టం గణనీయంగా పెరుగుతుందని, తద్వారా తాగునీటి సమస్య కొంతవరకు పరిష్కారం అవుతుందని అన్నారు. అలాగే వర్షపు నీటిని నిల్వ చేయడం ద్వారా భవిష్యత్తు తరాలకు నీటి వనరులను సంరక్షించడం అత్యంత అవసర మని తెలిపారు.ప్రశాంత్ నగర్ చెరువు అభివృద్ధి పనులలో చెరువు శుద్ధి, గట్టుల బలపరచడం, నీటి నిల్వ సామ ర్థ్యాన్ని



పెంపొందించడం, పరిసర ప్రాంతా లను అందంగా తీర్చిదిద్దడం వంటి కీలక పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ పనులు పూర్తయ్యాక చెరువు ప్రాంతం ప్రజలకు ఆహ్లాదకర వాతావరణాన్ని అం దించడమే కాకుండా, పర్యావరణ పరి రక్షణకు ఒక మోడల్‌గా నిలుస్తుందని ఎమ్మెల్యే ఆశా భావం వ్యక్తం చేశారు. నగరాభివృద్ధి దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి ప్రాంతంలో మౌలిక సదుపాయాల అభివృది ్ధకి ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఈ తరహా అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్,డిప్యూటీ మేయర్, కార్పోరేటర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అగ్ని గుండంగా రామగుండం

**❍ స్విమ్మింగ్ పూల్స్‌కు జనం పరుగులు..**

**❍ 45 డిగ్రీల తాపం..నీటిలోనే చల్లదనం..**



**గోదావరిఖని, జనంసాక్షి:**
వేసవి తీవ్రతతో గోదావరిఖని?రామగుండం పారిశ్రామిక ప్రాంతం అగ్ని గుండంలా మారింది. రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు చేరుకోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితుల్లో స్విమ్మింగ్ పూల్స్ ప్రజలకు ఉపశమనంగా మారుతున్నాయి.

**సింగరేణి ప్రత్యేక ముందడుగు**

ప్రభుత్వ రంగ సంస్థల్లో అరుదుగా కనిపించే విధంగా సింగరేణి సంస్థ ఈ ప్రాంతంలో స్విమ్మింగ్ పూల్స్ నిర్మించింది. ప్రజలకు అందుబాటులో ఉండేలా కోచ్‌లను నియమించింది.జేఎన్ స్టేడియం, గాంధీనగర్, బంగ్లౌస్ ఏరియా పూల్స్‌లో యువత, చిన్నారులు పెద్ద ఎత్తున ఈత నేర్చుకుంటున్నారు.

**తక్కువ ఫీజులతో ఊరట**

హైదరాబాద్, విశాఖపట్నం, బెంగళూరు, చెన్నై నగరాల్లో స్విమ్మింగ్‌కు భారీ ఫీజులు వసూలు చేస్తుండగా, సింగరేణి పూల్స్‌లో నెలకు కేవలం ?500 మాత్రమే తీసుకుంటున్నారు. ఇది స్థానిక ప్రజలకు పెద్ద ఊరటగా మారింది.

**కోచ్‌లపై విమర్శలు**

కొన్ని పూల్స్‌లో కోచ్‌లు సరైన శిక్షణ ఇవ్వడం లేదని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. నీళ్లలోకి దిగకుండా మార్గదర్శనం చేస్తున్నారని, అధికారులకు మాత్రం మంచి కోచ్‌లను ఏర్పాటు చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ఆరోగ్యానికి ఈతే మంత్రం

**రోజుకు 40 నిమిషాల ఈత వల్ల:**

బరువు నియంత్రణ
కండరాల బలం పెరుగుదల
గుండె, ఊపిరితిత్తుల పనితీరు మెరుగుదల
జ్ఞాపకశక్తి పెరుగుదల
బీపీ, కీళ్ల నొప్పులకు ఉపశమనం
నీటిలో శ్వాస వ్యాయామం వల్ల ఊపిరితిత్తుల సామర్థ్యం పెరిగి, మానసిక ఒత్తిడి తగ్గుతుంది.
"ఈత వల్ల లాభాలు"
శరీరానికి పూర్తి వ్యాయామం
ఒత్తిడి తగ్గింపు
లంగ్స్ కెపాసిటీ పెరుగుదల
ఆర్థరైటిస్, స్పాండిలోసిస్‌కు ఉపశమనం

**ప్రజల మాట**

"ఎండలు ఎక్కువగా ఉండటంతో ఈతే మాకు ఉపశమనం" ? స్థానిక యువకుడు

"తక్కువ ఫీజులతో మంచి సదుపాయం కల్పించారు" ? మహిళా వినియోగదారు

**కృతజ్ఞత**

ఈత వల్ల ఇన్ని లాభాలు ఉండటంతో పాటు తక్కువ ఖర్చుతో ఈ సదుపాయాలు అందిస్తున్న సింగరేణి యాజమాన్యంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# ఈనెల 25న టిఆర్ఎస్ (డి) సూపర్ సిక్స్ మేనిఫెస్టో విడుదల

**పార్టీ కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపు**

**హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ చింతల భరత్ రెడ్డి**



**చిగురుమామిడి ఏప్రిల్ 21 (జనంసాక్షి):** హైదరాబాద్ లో ఈనెల 25న శనివారం టిఆర్ఎస్ (డి) సూపర్ సిక్స్ మేనిఫెస్టో ఆవిష్కరణ కార్యక్రమానికి పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తరలిరావాలని తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ చింతల భరత్ రెడ్డి తెలిపారు.మంగళవారం భరత్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు భరోసా నిచ్చేలా తమ మేనిఫెస్టో ఉందని,అన్ని వర్గాల ప్రజలకు ఈ మేనిఫెస్టో అండగా ఉంటుందని చెప్పారు.సూపర్ సిక్స్ మేనిఫెస్టోలో రైతుల రక్షణ, యువకుల రక్షణ,మహిళా సంక్షేమం,ఆరోగ్య రక్షణ,ఉచిత విద్య,జయశంకర్ క్యాంటీన్స్ ఈ ప్రధాన మేనిఫెస్టో తో ప్రజల వద్దకు వెళ్తామని భరత్ రెడ్డి చెప్పారు.ప్రజల సంక్షేమం,రాష్ట్ర అభివృద్ధి,అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రజల ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. 420అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ను,పదేళ్లు అధికారంలో ఉండి ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్ ను, కేంద్రంలో అధికారంలో ఉండి తెలంగాణకు ఏం చేయలేకపోతున్న బిజెపి పార్టీలకు రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు.రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రక్షణ సమితి (డెమొక్రటిక్) పార్టీ అత్యధిక స్థానాలను కైవాసం చేసుకొని అధికారంలోకి వస్తామని భరత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# అతడే ఒక సైన్యం..!

**సీఎం సభ సక్సెస్ లో అన్నీతానే..!**
**జన సమీకరణతో పాటు సభ సక్సెస్ లో పీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు కీ రోల్**



**మంథని, ( జనంసాక్షి ) :** మంథని నియోజక వర్గంలోని భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నస్తూరి పల్లిలో రెండో విడత రైతు భరోసా సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రుల బహిరంగ సభ సక్సెస్ చేయడంలో ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరుడు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు.. అతడే ఒక సైన్యం మాదిరిగా అన్ని తానై వ్యవహరించారు. సభను సక్సెస్ చేసేందుకు కీలకపాత్ర పోషించారు. మంథని నియోజకవర్గంలో ప్రతి గ్రామం నుంచి జన సమీకరణతో పాటు సభ సక్సెస్ లో శ్రీనుబాబుదే ముఖ్యపాత్ర. అన్నకు తగ్గ తమ్ముడిగా హంగూ ఆర్భాటాలు లేకుండా ఒక సామాన్య కార్యకర్తలా సభ వద్ద ఉండి సభకు వచ్చిన మహిళలను రైతులను ప్రజలను దగ్గరుండి స్వాగతం పలికారు. మంత్రి శ్రీధరాబాబు సీఎంతో పాటు బిజీగా ఉండడంతో జన సమీకరణలో వాహనాల ఏర్పాట్లు, సభ వద్ద తాగు నీటి ఏర్పాట్లలో శ్రీనుబాబు పాత్ర మరువలేనిది. రైతు భరోసా సభ అనుకున్న దానికంటే ఎక్కువ మంది హాజరై ముఖ్యమంత్రి సభను విజయ వంతం చేసేందుకు శ్రీనుబాబు కృషి చేశారు. సభకు హాజరైన ప్రజలకు, రైతులకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, సభ సక్సెస్ లో పాల్గొన్న అన్ని శాఖల అధికారులకు శ్రీనుబాబు కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా ముత్యాల మల్లేష్ యాదవ్ నియామకం

**మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు ధన్యవాదాలు తెలిపిన మల్లేష్ యాదవ్**



**సైదాపూర్ ఏప్రిల్ 21( జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా సైదాపూర్ మండలం పెరుకపల్లె గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యాల మల్లేష్ యాదవ్ ను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు మేడిపల్లి సత్యం నియామకపు పత్రం జారీ చేశారు.కాంగ్రెస్ పార్టీ అభివృద్దే లక్ష్యంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కు నమ్మిన బంటుగా ఉంటూ నిరంతరం తనదైన మార్క్ తో పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తునన్న ముత్యాల మల్లేష్ యాదవ్ సేవలను గుర్తించిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించేందుకు కృషి చేశారు.పార్టీలకు అతీతంగా,ఎలాంటి పైరవీలకు తావులేకుండా అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పాలన చేస్తుందని మల్లేష్ యాదవ్ తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని సంక్షమా పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్లి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తారని తెలిపారు.తన నియమాకానికి సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు,జిల్లా అధ్యక్షుడు మేడిపల్లి సత్యంకు మల్లేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. మల్లేష్ యాదవ్ నియామకంతో మండలంలోని వివిధ గ్రామాల్లో తన అభిమానులు పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**

**సుల్తానాబాద్,ఏప్రిల్ 21(జనంసాక్షి) :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో వారి ధాన్యం విక్రయించి రైతులు మద్దతు ధర పొందాలని ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సూచించారు.మంగళవారం మున్సిపల్ పరిధిలోని సుగులంపల్లి లో ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం సుల్తానాబాద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు హాజరుకాగా ఆయనకు సహకార సంఘం ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు సీఈవో బూరుగు సంతోష్ ఘన స్వాగతం పలికి కాలువతో ఘనంగా సత్కరించారు. ప్రారంభించిన అనంతరం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి కటింగులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశించారు. రెండు మూడు రోజులలో పెద్దపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఐకెపి సహకార సంఘాల ద్వారా కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అవుతాయని మార్కెఫెడ్ ద్వారా మక్కలు కొనుగోలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్పర్సన్ బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, అదనపు కలెక్టర్ వేణు, శ్రీకాంత్ రెడ్డి,డి సి ఓ శ్రీ మాల, మండల వ్యవసాయ అధికారిణి పైడితల్లి, కౌన్సిలర్లు ఈర్ల స్వరూప శేఖర్, గాజుల రాజమల్లు, ఉట్ల వర ప్రదీప్, తొర్రి కొండ ప్రభాకర్, కందునూరి సమత కుమార్, కల్వల శంకరమ్మ ఓదెలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దుగ్యాల సంతోష్ రావు, రైతు సెల్ మండల అధ్యక్షులు పన్నాల రామన్న, సహకార సంఘ పర్సన్ ఇన్చార్జి వెంకటేశ్వర్లు, సీఈవో బూర్గు సంతోష్, సిబ్బంది రాజు శ్యామ్ తో పాటు రైతులు పాల్గొన్నారు.

